విశాలాంధ్ర
- విశాఖపట్నం
- అనకాపల్లి
- అల్లూరి సీతారామరాజు

హరేకృష్ణ మూవ్‌మెంట్ సంస్థ లో శ్రీ రామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలో గంభీరం గ్రామ పంచాయతీలో ఐఐఎం లో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ రామనవమి ఉత్సవాలను హరే కృష్ణ మూవ్ మెంట్ సంస్థ వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశంలో శ్రీరామనవమి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించింది. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు రామ తారక యజ్ఞం భగవంతుని నామం తారకనామం, భవబంధాల నుంచి విముక్తి చేయడం, తారకమంత్రం విశిష్టత భగవంతుని అష్టోత్తర 108 దివ్య నామాలను పఠిస్తూ యజ్ఞం నిర్వహించారు. సంకీర్తన నామ రామాయణం లయ భద్దంగా పఠించుతూ

సంకీర్తన నిర్వహించారు. శ్రీ సీతరామచంద్రులకు ధూప దీప నైవేద్య ములు సమర్పించారు. ప్రవచనం శ్రీ రామాయణంలోని 6 ముఖ్య ఘట్టాల గురించి, శ్రీరామ నామ ప్రాముఖ్యతను గురించి నిషకించన భక్తదాస తెలిపారు. కార్యక్రమంలో యదురాజా దాస భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

నేటి నుండి పదో తరగతి పరీక్షలు..

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - జిరాక్స్ సెంటర్లు మూసివేత

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : నేటి నుండి ఈ నెల 18 తేదీ వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలియచేసారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. నగర వ్యాప్తంగా 136 కేంద్రాలలో 29,607 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ వారి పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన మేరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవక తవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు సీపీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహిం చేందుకు ఇతర శాఖల సమ యంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రతి సర్కిల్ కు మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటా యని, పరీక్షా సమయం లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని, ఈ

విషయాన్ని గమనించి నిర్ణీతసమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది ఎవరు కూడా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు ఎవరైనా పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ వ్యక్తులు గానీ ఉండరాదని చెప్పారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. నగర వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డైల్ 100/112 లేదా వాట్సాప్ 9493336633 కు సమాచారం అందించాలని నగర పోలీస్ కమిషనర్ తెలియచేసారు.

ఉద్యమశీలి కామ్రేడ్ జి సుబ్బారావు అకాల మృతి

విశాలాంధ్ర-గాజువాక సిటీ: నగరానికి చెందిన ఉద్యమశీలి, ప్రజా నాయకుడు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన వ్యక్తి సిఐటీయూ సీనియర్ నాయకులు, జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ ధ్యక్షుడు కామ్రేడ్ జి.సుబ్బా రావు శనివారం రాత్రి కేర్ ఆసుపత్రిలో చికిత్స

పొందుతూ ఆకాల మరణం చెందారు. సుబ్బారావు బీహెచ్‌పివి లో ఉద్యోగం చేసుకుంటూ కార్మికులు, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. గాజువాక సిపిఎం కార్యదర్శిగా, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షు లుగా, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా అనేక బాధ్యతలు చేపట్టారు. ఆయన మృతి కార్మికవర్గానికి, పేద ప్రజానీకానికి తీరని లోటు అంటూ ఆయన అభిమానులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ నాయకులు, పలువురు కార్మికులు, సిఐటీయూ నాయకులు, ఇతర వామపక్ష, అఖిలపక్ష పార్టీ నాయకలు మాట్లాడుతూ ప్రజా పోరాటాల చైతన్యాన్ని పుణికిపుచ్చుకొని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే వారి జీవితాన్ని అంకితం చేశారనీ. ప్రజా పోరాటాలను అభిమానించే వారందరికీ ఆయన మరణం తీరని దు:ఖాన్ని మిగిల్చిందిని వారి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

తాండవ రిజర్వాయర్ గేట్ల నుంచి లీకేజీలు

విశాలాంధ్ర-నాతవరం: అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో 52వేల ఎకరా లకు సాగునీరు అందించే తాండవ రిజర్వాయర్ మెయిన్ గేట్ల ద్వారా లీకేజీల రూపంలో నీరు చాలా వరకు వృధాగా పోతుంది. దీనిని అరికట్టే చర్యలు చేపట్టకుంటే

రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఇబ్బందులు తప్పవని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 380 అడుగులు కాగా, గత ఏడాది డిసెంబరు 21న తాండవ రిజర్వాయర్ నీటిని నిలిపివేసే నాటికి 373 అడుగుల నీటిమట్టం ఉండేది. అయితే నీరు విడుదలను నిలిపివేసినప్పటికీ మెయిన్ గేట్ల ద్వారా నాటి నుంచి నీరు లీకేజీల రూపంలో కుడి, ఎడమ కాలువలకు పోతూనే ఉంది. గత ఏడాది ఖరీఫ్ పంటకు తాండవ నీరు విడుదలకు ముందు నుంచే లీకేజీలు ఉండటంతో గుర్తించిన అధికారులు గత ఏడాది జులైలో రూ.7.4లక్షలు విడుదల చేశారు. తద్వారా లీకేజీల అరికట్టేందుకు ప్రయత్నించారు. అయితే కాంట్రాక్టర్ ఎవరూ టెండర్ వేయడానికి ముందుకు రాలేదు. దీంతో నిత్యం నీరు వృధాగా పోతూనే ఉంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి లీకేజీలు అరికట్టేలా చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి మహోత్సవం కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-పాయకరావు పేట: ఐక్య రాజ్యసమితి చే విశ్వ విజ్ఞానవంతుడు గా ప్రకటించిన ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న దేశ వ్యాప్తంగా నిర్వహించే మహోత్స వాలను విజయవంతం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి మహోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, పట్టణ అధ్యక్షులు జెక్కల సూరిబాబు, కార్యదర్శి చిరుకూరి రమణ, డిబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పెదపాటి నూకరాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఈలపు నాగబాబు, మాలమహానాడు పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ గారా విజయ్ బాబు, నాయకులు బడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ శనగపప్పు పంపిణీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : రామన్నపాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే 50 మంది పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కుంద్రపు శేషు 2 కేజీల

చొప్పున శనగపప్పు పంపిణీ చేశారు. పాడి రైతులు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలనే సదుద్దేశంతో హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు ప్రతి క్షణం వెనుదన్నుగా ఉన్నాదన్నారు. కార్యక్రమంలో ధర్మిరెడ్డి అప్పలనాయుడు, కిషోర్, రాము, రెడ్డి చిన్నరాము, ధర్మిరెడ్డి బాబురావు, శ్రీరాములు, రవణమ్మ, రాజులమ్మ, ప్రసాద్, లాలం శ్రీను రైతులు పాల్గొన్నారు.

వృద్ధురాలి పై హత్యాయత్నం

విశాలాంధ్ర-పద్మనాభం: పులపా పద్మావతి(68) అనే వృద్ధురాలి పై రెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఆస్తి విషయంలో స్వల్ప తగాదా జరిగి బావ కొడుకు జగ్గారావు, మరిది రమేష్, తోడికోడలు మనిమాల కలిసి క్రికెట్ బాట్‌తో దాడిచేశారు. దీంతో వృద్ధు

రాలికి తీవ్ర గాయాలయ్యాయి. కొడుకు తల్లిని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయిస్తున్నాడు. చికిత్స అయ్యాక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేస్తానని వృద్ధురాలు తెలిపింది. తనకు రక్షణ కల్పించాలని ఆమె కోరింది.

ఉత్తరాంధ్ర మంత్రులకు మతిభ్రమించినట్టుంది... బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: లక్షల కోట్లు అప్పులు చేసి దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం అమరావతిలో భూములు వైసిపి కార్యకర్తలకు పంపిణీ చేయడానికి సిద్ధమైన జగన్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గు లజ్జ వంటివి ఉంటే బొత్స సత్యనారాయణ ఈ విధంగా

మాట్లాడరని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు బొత్సపై విరుచుకు పడ్డారు. రైతు ప్రభుత్వం అనేది చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రైతులను విమర్శించడ, అమరావతి ప్రాంత రైతులు 29 గ్రామాల ప్రజలు 1200 రోజులుగా ఉద్యమం చేస్తుంటే ఒక్క ప్రజాప్రతినిధి కూడా వారి సమస్య ఏమిటని అడగలేదు, కానీ వారిచ్చిన భూముల్లో దోచుకోవడానికి తాకట్టు పెట్టడానికి ఏ విధంగా ధ్వంసం చేయాలని నిత్యం ఆలోచనతో జీవోలు చేయడం కోర్టుల ద్వారా మొట్టికాయలు తినడం అలవాటు చేసుకున్నరే తప్పతప్పు తెలుసుకోవడానికి ప్రయత్నం చేయడం లేదని,నాడు అమరావతిలోఒక్క ఇటుకు పడలేదని, శ్మశానమని, ఎడారి అనిలక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి క్యాబినెట్ మంత్రులతో సహా ప్రజా ప్రతినిధులు అందరూ జగన్ బాటే పట్టారని ఇప్పుడిప్పుడే కొంతమంది ఎమ్మెల్యేలు బయటకు వచ్చి అమరావతికి మద్దతుగా మాట్లాడు తున్నారని వాస్తవ పరిస్థితులు తెలుసుకుంటున్నారని దొంద వైఖరితో మాట్లాడే మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ పరిపాలనా రాజధాని అవు తుందని విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఉత్తరాంధ్ర మంత్రులకు సామంత రాజు వైవి సుబ్బారెడ్డికి పోటీ చేసిన అభ్యర్థులకు గట్టి బుద్ధిచెప్పారని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటు వచ్చిందానికే ఏమైపోతుంది ప్రశ్నించిన బొత్సకు భయమెందుకు అని నాగ జగదీష్ ప్రశ్నించారు. పశువుల మంత్రి సొంత పార్టీ కార్యకర్తలతో చిత్కరిం చబడిన సీదరి అప్పలరాజు లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదని లోకేష్ కు వస్తున్న ప్రజాధరణం చూసి ఓర్వలేక నాటి ముఖ్యమంత్రి కొడుకు ముఖ్యమంత్రి అవుతాడని అప్పలరాజు మాట్లాడడం వింతగా ఉందని మహామేత రాజశేఖర్ రెడ్డి కుమారుడు జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు లోకేష్ ముఖ్యమంత్రి అయితే నీకు బాధ ఎందుకు అని నాగ జగదీష్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బాధ్యత తీసుకుంటామని చెప్పారు కాబట్టి తక్షణమే బొత్స, ధర్మాన, సీదిరి ఆంధ్ర కేఏ పాల్ గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయా లని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. మాది ప్రజా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం మూడున్నర కోట్లు ప్రజలు మావైపే ఉన్నారని గొప్పలు చెప్పిన పెద్దలు పట్టభద్రులు ఎన్నికల్లో వెండి భరిణ ఓటుకి 1000 నుండి 5000 రూపాయలు చేసిన మీకు బుద్ధి చెప్పిన విషయాన్ని కూడా మర్చిపోతున్నారని, జగన్ రెడ్డి ప్రభుత్వానికి, పరిపాలన విధానానికి, ఉత్తరాంధ్ర ప్రజలను నిత్యం మాయ చేస్తూ దోపిడీ చేస్తున్న విషయానికి పట్టభద్రులు బుద్ధి చెప్పారని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింహారావు ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్తదితరులు పాల్గొన్నారు.

యస్. రాయవరం లో భారీ వర్షం

విశాలాంధ్ర-యస్. రాయవరం: మండలంలో భారీ వర్షం కురిసింది. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల

సమ యంలో ఆకాశం ఒక్క సారిగా నల్లని మేఘాలు దట్టంగా ఏర్పడ్డాయి. మెరుపులతో వర్షం ప్రారంభమైంది. సుమారు గంట పాటు వర్షం పడడంతో నీరు రోడ్లపై ప్రవహించింది. యస్. రాయవరం గ్రామంలో మురికి కాలువలు నిండి రోడ్లపై వర్షపు నీరు ప్రవహించింది. పలు గ్రామాల్లో రైతులు వరి నూర్పిడి జరుగుతున్న సమయంలో ఈ వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఘనంగా మట్టల ఆదివారం

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండ లం లోని పలు చర్చుల్లో క్రైస్తవ భక్తులు ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. మొండి జమి

గుడ గ్రామంలో జొయ్ అండ్ పీస్ మినిస్ట్రీస్, స్థానిక పాస్టర్ పేతురు అధ్వర్యంలో క్రైస్తవ భక్తులు గ్రామంలో మట్టలు పట్టుకొని ప్రభువు నినాదాలతో ఘనపరిచారు..

సమ సమాజ స్థాపన జై భారత్ లక్ష్యం

విశాలాంధ్ర-కోటవురట్ల: సమాజంలో వ్యక్తులు,కులాలు,మతాల మధ్య ఉన్న తారతమ్యాన్ని తొలగించి సమ సమాజ స్థాపనకు జై భారత్ కృషి చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడాల

వెంకటరమణ అన్నారు. ఈనెల 16న విజయవాడ బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సామాజిక విప్లవ రణభేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను రాట్నాలపాలెం లో ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు వెంకట రమణ మైలపల్లి త్రిమూర్తులు మాట్లాడుతూ అంటరానితనం, బానిసత్వం, కులాల మతాల మధ్య విద్వేషాలను అరికట్టవలసిన పాలకులే వాటిని పెంచి పోషించడం బాధాకరమన్నారు. సమాజంలో వ్యక్తుల మధ్య సమానత్వం సాధించడానికి, కులాలు మతాలమధ్య అంతర్యాన్ని తొలగించడానికి అనేక చైతన్య కార్యక్రమాలను జై భారత్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 16న విజయవాడలో సామాజిక విప్లవ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అణగారిన వర్గాలకు చెందిన వారంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ ప్రతినిధులు కోటవురట్ల సర్పంచ్ అనిల్ కుమార్, దాసరి వెంకటరావు, బూకా యేసు, జేవీ ప్రసాద్, బోడపాటి రవి, కాకర కుమార్, మట్ల చిన్న అప్పారవు పలువురు జై భారత్ సభ్యులు పాల్గొన్నారు.

కిండలం బాధితుల కుటుంబాలకి అండగా వంతల రామన్న...

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి జిల్లా పెద బయలు మండలం కుంతుర్ల పంచా యతీ కిండలం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి వరస మరణాలతో ఇప్పటి వరకు ఏడుగురు, మృత్యువాత పడి

ఉన్నారు. మరణించిన కిముడు చిన్నం నాయుడు, కిముడు బోడంనాయుడు, కీముడు రామ్ నాయుడు, వంచరంగి రామన్న దొర,. కొనబోయిన ఈశ్వరమ్మ, కిముడు పాప. కిముడు కృష్ణం నాయుడు మరణించిన ఈ ఏడుగురు కుటుంబాలను వర్షానికి కూడా లెక్కచేయక ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలకు వంతల రామన్న తనకు తోచిన సహాయాన్ని అందించారు. ప్రభుత్వ అధికారులు సహజ మరణాలను తేల్చడం తెలియ జేయకపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మరణించిన ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మళ్లీ మీకు ఎప్పుడైనా ఏదైనా కష్టం, నష్టం జరిగిన నేరుగా నా నెంబర్ కి సొంప్రదించండని ప్రతి కుటుంబానికి ఓదార్చి మనోధర్యాన్నిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు 2014లో ఎంపీ,ఎమ్మెల్యే, అలాగే 2019లో ఎమ్మెల్యే గెలవడానికి కీలకపాత్ర వహించిన రాజకీయ ఉద్దండడు లికూడా కళ్యాణ , భాస్కరరావు, చిట్టిబాబు పాస్టర్, వెంకట్ పాస్టర్, నవీన్, మోజేష్ వైకుంఠం ,సోమేశ్,కొండబాబు, శివ బాబు,తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసగించిన మోడీ...

ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఎన్ మధురెడ్డి

విశాలాంధ్ర-విశాఖ : అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, వంద రోజుల్లో నిత్య వసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, ప్రతి పేదవాడి అకౌంట్ లో రూ.15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేశారని

ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఎన్ మధురెడ్డి విమర్శించారు. 16వ వార్డు ఏఐవైఎఫ్ యూత్ జనరల్ బాడీ సమావేశం అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి 9 ఏళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందని అన్నారు.16వ వార్డు కార్యదర్శి కెల్లా రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖాళీగా ఉన్న రెండు లక్షలు ఉద్యోగాలను భర్తీ చేయకుండా వార్డు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకొని యువతకు టోపీ పెట్టారన్నారు. ఉన్నత చదువులు చదువుకొన్న యువత ఉద్యోగాలు రాక మద్యం, గంజాయి, డ్రగ్స్ కి బానిసై నాశనమవుతున్నారని అన్నారు. యువతకు ఉద్యోగాలు వచ్చే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బన్నీ, తేజ, నిశాంతు, వినయ్ కిరణ్, వైకుంఠ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ వంతెన విస్తరణ జరగాలి : బలిరెడ్డి

విశాలాంధ్ర-గాజువాక : తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి విస్తరణ చెయ్యాలని ఎమ్మెల్యే పి గణబాబుకి ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు.గతంలో కంచరపాలెం రామ్మూర్తిపేట పాత గోపాలపట్నం కొత్తపాలెం రైల్వే బ్రిడ్జిలను విస్తరణ చేసి అక్కడి ప్రజలు మన్నన పొందిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేసారు. జీవీఎంసీ 88 వార్డులో మంగలపాలెం జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం రాజీవ్ గృహకల్ప కాలనీ టాటా టిడికో

హుదూహుద్ కాలనీ ఎల్ అండ్ టి నిర్మిస్తున్న గృహాలు మొత్తం నివాసికులు సుమారు 12 వేల మంది కుటుంబాలు జనజీవనం సాగిస్తున్నారన్నారు. వారు బ్యాంకు పనులకు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి బ్యాంకులకు మీసేవ కాలేజీ జిల్లా పరిషత్ తో ఉన్నత పాఠశాలకి పోస్ట్ ఆఫీస్ కి విద్యుత్ బిల్లులు కొట్టుకోవడానికి అగనంపూడి రావాలంటే దువ్వాడ రైల్వే బ్రిడ్జి దాటుకొని ఎనిమిది కిలోమీటర్లు దాటుకొని రావాల్సి వస్తుందన్నారు. అదే తలానవానిపాలెం రైల్వే బ్రిడ్జి విస్తరణ చేసినట్లయితే కేవలం రెండు కిలోమీటర్లు వస్తుంది కావున కార్లు వ్యాన్లు ఆటోలు రాకపోకలకు బ్రిడ్జి విస్తరణ చేసి ప్రజలకు సౌకర్యం చేయాలని కోరారు. ఎమ్మెల్యే గణబాబును కలిసిన వారిలో స్థానిక అఖిలపక్ష నాయకులు మొల్లి కోటేశ్వరరావు చట్టి దేవుడు మొల్లి అప్పలరాజు పాలవలస సత్యనారాయణ మొల్లి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర-పాడేరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధి కారి రోణంకి గోపాలకృష్ణ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధిం చాలని ఆకాంక్షించారు. గిరిజన

విద్యార్థుల ఉన్నత చదువులకు, పోటీ పరీక్షలకు ఐటీడీఏ అండగా ఉంటుందని చెప్పారు.

పది పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాటు : ఎంఈఓ

డుంబ్రిగూడ: సోమవారం నుండి జరగ బోయే పది పరీక్షలకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు జరిగిందని స్థానిక మండల విద్యా శాఖ అధికారి ఎస్. రామచంద్రరావు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 573 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. అలాగే

34మంది ఇన్వి జిలెటర్లను నియమించామన్నారు. నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాలకు అనుమతించరని ఎంఇఒ రామచంద్రరావు చెప్పారు. ఇన్విజిలెటర్స్ తమ విధి నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని కోరారు.

పద్మనాభం: 10వ తరగతి పరీక్షలకు మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటులన్ని పూర్తి చేసామని మండల విద్యాశాఖ అధికారి, పద్మనాభం పోలీస్ స్టేషన్ సిఐ సన్యాసినాయుడు తెలియజేశారు. సుమారు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 676 మంది పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మద్ది, పద్మనాభం, రేవిడి, రెడ్డిపల్లి లలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామని, ప్రతి పరీక్షా కేంద్రానికి డిపార్ట్మెంట్ అధికారులను, పరీక్ష చీఫ్ లను ఇప్పటికే నియమించామన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల లౌడ్ స్పీకర్లు పెట్టడం, అందుబాటులో జెరాక్స్ షాపులు తెరవకూడదన్నారు. పరీక్షా కేంద్రానికి ఒక నిమిషం లేటైనా అనుమతించడం జరగదు కాబట్టి సదరు విద్యార్థులు నిర్ణయిత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు .పరీక్షా కేంద్రాలు వద్ద ఏటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు మరియు ప్రతి ఒక్కరూ పరీక్షలకు సహకరించాలని తెలియజేస్తూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ ను చెప్పారు.

యలమంచిలి/రాంబిల్లి : పరీక్షలకు యలమంచిలి, రాంబిల్లి మండలాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. నేటి నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఈ నెల15 వరకు జరుగుతాయని ఈ పరీక్షలకు యలమంచిలి పట్టణ,మండలం వ్యాప్తం గా 900 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని వారి కోసం యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాల, ప్రభుత్వ బాలికల,కొత్తపేట ఉన్నత పాఠశాల,సెయింట్ మేరీస్ పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు, అలాగే రాంబిల్లిలో 738మంది పరీక్ష రాయనున్నట్లు,మండల కేంద్రంలో గల రాంబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రవీంద్ర పాఠశాల, దిమిలి ఉన్నత పాఠశాల, పంచదార్ల ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9:30 గం.ల నుంచి మధ్యాహ్నం 12:45గం ల వరకు జరగనున్న ఈ పరీక్షలకు విద్యార్థులు 8:30 కి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు,వెలుతురు, టాయిలెట్స్ లాంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.విద్యార్థులంతా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

టెన్త్ పరీక్ష కేంద్రాల సందర్శన

హుకుంపేట : మండలంలోని నేటి నుంచి జరుగు పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పా ట్లు సర్వం సిద్ధం చేశామని పాడేరు డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు తెలిపారు. ఆదివారం ఆయన హుకుంపేట, బాకూరు పదవ

తరగతి పరీక్ష జరగనున్న కేంద్రాలను పరిశీలిం చారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హుకుం పేట మండల కేంద్రంలోని ఎ సెంటర్లో ని గిరిజన సంక్షేమ పాఠశాల, గవర్న మెంట్ హైస్కూల్,ఇంగ్లీష్ మీడియం 1 ఇంగ్లీష్ మిడియం బాలికల పాఠ శాలని, కస్తూర్బి గాందీ పాఠశా, గూడ, ఆలంపుట్టు, పెదగరువు, సూకురు పాఠశాల చదువు తున్న విద్యార్థిణి, విద్యార్థులు ఎ సెంటర్లు పాఠశాలపేర్లు గవర్నమెంట్ హైస్కూల్ 198 మంది గిరిజన సంక్షేమ పాఠశాలలో 196 మంది కస్తూర్బి పాఠశాలో 168 బాకురు హైస్కూల్ బి.సెంటర్ మజ్జివలస, బొడ్డాపట్టు, మేరకచింత, బాకురు హైస్కూల్ బాకురు బాలికల పాఠశాల విద్యారు. విద్యార్థిణిలు 146 మంది హుకుంపేట ఎసెంటర్లో మొత్తం 562 మంది బాకురు బి,సెం టర్లో 146 మండల మొత్తం 708 మంది. పరీక్షలో హజరు. అవుతు న్నారని తెలిపారు. పరిక్ష కేంద్రలు వద్ద అన్ని సౌకర్యలు ఏర్పాట్లు పూర్తి చేయాటం జరిగిం దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే శ్రీ సింహాద్రి అప్పన్న కల్యాణం

- సాయంత్రం 4 గంటలకు కొట్నాలు ఉత్సవం
- రాత్రి 7 గంటలకు ధ్వజారోహణం
- 8గంటలకు ఎదురు సన్నాహం
- 9 గంటలకు రథోత్సవం -10.30 నుంచి కల్యాణం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర, దేశ, విదేశాల ఆరాధ్యదైవం అయినటువంటి శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి వార్షిక తిరు కల్యాణ మహోత్సవం నయన మనోహరంగా జరిగింది. సింహాద్రివాసుడి వార్షిక తిరు కల్యాణోత్సవాలను పురస్కరించుకుని సింహగిరి చుట్టూ అధిష్ఠించిన అష్టదిక్పాలకులకు అర్చకస్వాములు భూత బలిప్రదానం నిర్వహించారు. బలిహరణం అనంతరం ఇంద్రాది ముక్కోటి దేవతలను వివాహానికి ఆహ్వానిస్తూ ఆలయ ధ్వజస్తంభానికి గరుడ పటాన్ని ఎగురవేసి ధ్వజారోహణం సంప్రదాయబద్ధంగా జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లు వేర్వేరు పల్లకీల్లో అధిష్ఠించి మాడవీధుల్లో ఎదురు సన్నాహ ఉత్సవంలో భక్తులకు కనువిందు చేశారు. జోడుభద్రాల వద్ద విశ్రాంత ప్రత్యేక వేదికలపై దేవతా మూర్తులను అధిష్ఠింపజేసి ఇరు వర్గాల వైశిష్ట్యాన్ని అర్చకులు సంవాద సేవ నిర్వహించారు. అనంతరం స్వామి, దేవేరులు కలిసి వూరేగిం పుగా వెళ్లి రథాన్ని అధిరోహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు తొలి కొబ్బరికాయ కొట్టి రథంపై స్వామిని దర్శించుకున్నారు. తరువాత కార్యనిర్వాహణాధికారి వి. త్రినాథరావు, ధర్మకర్తలు కొబ్బరికాయలు కొట్టి స్వామిదర్శనం చేసుకున్నారు. రథసారథి కదిరి లక్ష్మణరావు స్వామికి దిష్టితీసి సారథ్యాన్ని వహించారు. నాదస్వర మంగళవాయిద్యాలు, హరినామ స్మరణలు... మార్మోగుతుండగా మాడవీధుల్లో రథోత్సవం... అద్భుతంగా సాగింది.

భక్తజన పరవశం... అప్పన్న కల్యాణం

పచ్చని బృందావనాన్ని తలపించే నృసింహ మండపంలోని ఉద్యానవనంలో బంగారు వర్ణంలోని వివాహ మండపంలో అప్పన్న స్వామి, శ్రీదేవి, భూదేవేరుల పరిణయం వేడుకగా జరిగింది. రాష్ట్ర ఆగమ సలహా మండలి సభ్యులు శ్రీమాన్ గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు, వేదపండి తులు కల్యాణ ప్రక్రియను జరిపించారు. లోక కల్యాణ కారకులైన దివ్య మూర్తుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచి సుముహూర్తాన్ని జరిపించారు. స్వామి తరఫున అర్చక స్వాములు మంగళ స్వరూపులైన అమ్మవార్ల మెడలో మాంగళ్య ధారణ జరిపించారు. ఆణిముత్యాలను తలంబ్రాలుగా పోసి వేడుక జరిపించారు. దేవస్థానం ఈవో త్రినాధరావు, ఈఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు, డిఇ, ఏ.ఈ లు ఏ.ఈ.ఓ లు, సూపరిండేట్లు ఇతర సిబ్బంది నేతృత్వంలో ముత్యాల తలంబ్రా లను భక్తులకు పంపిణీ చేశారు. అన్నదాన భవనంలో ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే పి.గణబాబు, ముత్తంశెట్టి, శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, జిల్లా ఉన్నతాధికరులు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఏ.సి.పి అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు జరిగాయి.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆంధ్ర బాడీలిఫ్టింగ్ విజేతలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: 7వ ఆంధ్ర బాడీ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఆంధ్ర రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పోటీదారులు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంట ల వరకు జరిగిన ఈ పోటీల్లో సీనియర్ ఏడు గ్రూపులో, మాస్టర్స్ మూడు గ్రూపుల్లో తలపడ్డారు. 55కేజీల కేటగిరిలో మొదటిస్థానం సూర్య నారాయణ రెండో స్థానం వై. హరికుమార్, మూడోస్థానం జి.యుగంధర్, కైవసం చేసుకున్నారు. 60 కేజీల కేటగిరిలో ప్రథమ విష్ణువర్ధన్ ద్వితీయ బి.ప్రసాద్ రెడ్డి, తృతీయ ఎం హరి ప్రసాద్ స్థానాలు గెలుపొందారు. 65 కేజీలు కేటగిరిలో ఆర్ గణేష్, సల్మాన్, డి.నాగేంద్ర 70 కేజీల కేటగిరిలో దీలిప్, ఈశ్వర్ ఆకాష్ ఎస్ అనిల్ కుమార్ 75 కేజీల కేటగిరిలో కే మణికంఠ, ఎన్ కుమార్ రెడ్డి, ఎస్ అనుదీప్ 80 కేజీలు కోన ఆనందరావు, ఎస్ వంశీ రాజు, ఏ భాస్కర్,80 కేజీలు పైపడిన ఎస్ చందు, ప్రణయ్, చందు విద్యా సాగర్ మొదటి మూడుస్థానాలు సాధించారు. మాస్టర్స్ విభాగంలో 40 నుంచి 40 సంవత్సరాలలోపు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. 40 నుంచి 45 సంవత్సరాలు ఎం సీతారామ్, వై శ్రీనివాస రావు, ఎన్ వెంకటేశ్వర రెడ్డి, 45 నుంచి 50 సంవత్సరాలు, ఎస్ శ్రీరామ చంద్రన్, కోన గోవింద రావు, వి వెంకటరావు వరుసగా 50 సంవత్సరాలు పైబడి క్యాటగిరిలో బి.ఆనందరావు, ఎం సింహాచలం, ఎన్ మహేశ్వ రరావు మొదటి మూడు స్థానాలు విజయం సాధించారు. గెలుపొందిన విజేతలకు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త కేకే రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు చొక్కాకుల వెంకటరావు, 14 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, ఆంధ్ర బాడీ లిఫ్టింగ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎస్ శివశంకర్, కిలాని గణేష్ లు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య కు 15లోగా దరఖాస్తులు చేసుకోవాలి

మిషన్ వాత్సల్య పథకం ద్వారా అర్హులకు ఆర్థిక చేయూత

ఐసీడీఎస్ ఇంఛార్జి సీడీపీఓ రమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ వాత్సల్య పథకం ద్వారా అర్హులకు ఆర్థిక చేయూతను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం కింద స్పాన్సర్షిప్ (ప్రాయోజిత పథకం) కు అర్హులైన బాలలు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ రమ్య అన్నారు. 18 ఏళ్ల లోపు ఉండి, రక్షణ, సంరక్షణ అవసరమైన వారి కనీస అవసరాలను తీర్చేందుకు ప్రతినెలా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులకు ఆర్థిక, ఇతరత్రా విద్య, వైద్య, అభివృద్ధి అవసరాలను తీర్చేందుకు మిషన్ వాత్సల్య కింద షరతులతో కూడిన సహాయం అందిస్తారని, స్పాన్సర్షిప్ ద్వారా ఎంపికైన పిల్లలకు నెలకు ఒక్కొక్కరికి రూ.4 వేలు ఇస్తారని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ సంవత్సర ఆదాయం రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96 వేలకు మించకూడదని. కాలు పరిమితి.... జేజే బోర్డు, సి డబ్ల్యూ సి కోర్టు లిఖితపూర్వకంగా నమోదు చేసిన కారణాల ఆధారంగా అవసరాన్ని బట్టి స్పాన్సర్షిప్ పొడిగించవచ్చు. ఏ సమయంలోనైనా స్పాన్సర్షిప్ అందుకుంటున్న బాలలు, ఏదైనా వసతిగృహం, బాలసదనంలో చేర్పించిన తర్వాత సహాయం నిలిపివేస్తారని. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలల విషయంలో మినహా పాఠశాలలకు వెళ్లేవారు, పాఠశాల హాజరు 30 రోజులకుపైగా సక్రమంగా లేదని తేలినా సమీక్షించి, తాత్కాలికంగా నిలిపివేస్తారని, మిషన్ వాత్సల్య స్పాన్సర్షిప్ కోసం ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారన్నారు. పాఠశాలలు, ఇతరత్రా ప్రాంతాల్లో బాలలను గుర్తించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నారని,. ఏప్రిల్ 15లోగా అర్హులైన బాలలచే దరఖాస్తు చేయిస్తున్నారని,. అనాథలుగా ఉంటూ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్న వారు,. తల్లి వితంతువు, విడాకులు తీసుకున్న, కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు,. తల్లిదండ్రులు ప్రాణాపాయ/ప్రాణాంతక వ్యాధికి గురై ఉంటే, తల్లిదండ్రులు ఆర్థికంగా, శారీరకంగా అసమర్థులై పిల్లలను చూసుకోలేని కుటుంబంలోని వారు, జువైనల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలు (ప్రకృతి వైపరీత్యానికి గురైన బాలలు, బాల కార్మికులు, అంగవైకల్యం కలిగిన పిల్లలు, ఇంటి నుంచి పారిపోయి వచ్చిన వారు, బాలయాచకులు, వీధుల్లో నివసించే బాలలు, సహాయం, పునరావాసము అవసరమైన వారు, దోపిడీకి గురైన పిల్లలు). కోవిడ్ 19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి "పీఎం కేర్ ఫర్" పథకం కింద నమోదైన వారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, ప్రగతి భవన్, సెక్టార్-9, ఎంవిపి కాలనీ విశాఖపట్నం. జిల్లా పరిధిలోని అర్బన్-1 ఐసిడిఎస్ కార్యాలయం, విశాఖ అర్బన్-2 ఐసిడిఎస్ కార్యాలయం, పెందుర్తి ఐసిడిఎస్, ఐసిడిఎస్ కార్యాలయం. జిల్లా ఇన్చార్జి బాలల సంరక్షణ అధికారి ఎం రమేష్ (8978917154), రక్షణ అధికారి మమత (9849855562). సంబంధిత కార్యాలయాలలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

ఇక్కడ వృధా.... అక్కడ వ్యధ

- నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్న పాలకులు, ఉన్నతాధికారులు

విశాలాంధ్ర -చింతపల్లి: వేసవికాలం ప్రారంభంలోనే చింతపల్లి మండల కేంద్రంలో నీటి సమస్య ప్రజలను పట్టిపీడిస్తుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి నిల్వలు లేకపోవడంతో సమస్య జటిలంగా మారుతుందని ఒకపక్క గ్రామీణ నీటిపారుదల శాఖ మరోపక్క పంచాయతీ పాలకవర్గం, అధికారులు చెబుతున్నప్పటికీ మండల కేంద్రంలో కొన్ని ప్రాంతాలలో నీరు వృధాగా పోతుండగా మరికొన్ని ప్రాంతాలకు కనీసం నీరు అందని పరిస్థితి ఉంది. నీటి సమస్య అధికంగా ఉందని ఈ మధ్యకాలంలోనే కొన్ని వీధుల ప్రజలు గ్రామీణ నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని ముట్టడించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇదేక్రమంలో సంత మార్కెట్ సమీపంలోనూ, మిగిలిన కొన్ని వీధులలో పైపులు పగిలిపోయి నీరు వృధాగా పోతున్న దృశ్యాలు అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరం. గ్రామంలోని సాయి నగర్ వీధి మహిళలు నీటి కోసం గ్రామీణ నీటిపారుదల శాఖ పంచాయతీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ వారికి నీరందని పరిస్థితి. రామాలయం వీధిలో మాత్రం పైపులు పగిలి నీరు వృధాగా పోవడం పరిపాటి. ఇటువంటి భిన్న సమస్యలున్న చింతపల్లి లో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు ప్రతి ఏటా వైఫల్యం చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి

విశాలాంధ్ర- గాజువాక సిటీ: గాజువాక పాత కర్నవానిపాలెం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో సమావేశం జరిగింది .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని పోలింగ్ బూత్లను సందర్శించి ప్రతి పోలింగ్ బూత్ కి 11 మందితో కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఏప్రిల్ ఆరవ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు గోలి శంకరరావు, జిల్లా ఉపాధ్యక్షులు దేనంకొండ. కృష్ణంరాజు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ రోహిణి, గిరిజ, వసంతవర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్, ఐటీ విభాగం ఇంచార్జ్ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు లలిత, మండల అధ్యక్షులు గూటూరు. శంకర్రావు,కోసూరు. తాతారావు, పి.నాగేశ్వరరావు, కే.అప్పలరాజు, జిలకర్ర భువనేశ్వరి, రమణ, వెంకటరావు, కట్ట పద్మ, ప్లీడర్ ఈశ్వరరావు, ఆది సత్తిబాబు, సియ్యాద్రి అప్పలరాజు, సోమశేఖర్, కోదండరావు, లావణ్య, శ్రీనివా సరావు, రంజిత్, వెంకటనారాయణ రాజశేఖర్, రామునాయుడు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

1973 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: స్థానిక ఏఎం ఏఏ హైస్కూల్ 1973 సంవత్సరం పూర్వపు పదవ తరగతి బ్యాచ్ ఆదివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సమావేశాలలో తమ బ్యాచ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 40 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని తమకు విద్య నేర్పిన గురువులు ఎల్ ఎన్ శాస్త్రి, వెంకట్ రాజులను దుస్సాలువలతో ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో గత రెండేళ్లుగా పాఠశాలకు 2 లక్షల 30 వేల రూపాయల ఫర్నిచర్ ను అందజేశామని తెలిపారు. పాఠశాల క్రమశిక్షణకు మారుపేరని ఉపాధ్యాయుల శిష్యరికంలో విద్యను అభ్యసించామని తమ అభ్యున్నతికి కారకులైన గురువులను జీవితాంతం తమ హృదయాలలో గుర్తుంచు కుంటామని అన్నారు. ఈ సందర్భంగా మిత్రులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని పాఠశాల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం ఒక పండగల ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. గురునాధరావు పాండురంగ, దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు), బుద్ధ రామకృష్ణ సుధాకర్ శంకరనారాయణ, తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమం

మొక్కలు నాటుతున్న ఆర్డీవో

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవం పాలెం మండలం తాడపాల గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమం పూర్తయింది. ఈ సందర్భంగా నర్సీపట్నం ఆర్డీవో హెచ్వి.జయరాం ఆధ్వర్యంలో స్టోన్ ప్లాంటేషన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలో ఉన్న 663 ఎకరాల ప్రభుత్వ ప్రైవేటు సరిహద్దు రాళ్లను ఆర్డీవో జయరాం పర్యవేక్షలో పాతించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఏప్రిల్ నెల ఆఖరు కల్లా అన్ని గ్రామాల్లోనూ రీ సర్వే పూర్తవుతుందన్నారు.

వై వి సుబ్బారెడ్డి కి ఘన స్వాగతం

విశాలాంధ్ర -పాయకరావుపేట: వైసీపి ఉత్తరాంధ్ర ఇంచార్జ్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ వై వి సుబ్బారెడ్డి కి జాతీయ రహదారి తాండవ జంక్షన్ వద్ద మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. విశాఖపట్నం నుంచి తుని లో ప్రైవేట్ కార్యక్రమానికి వెళుతున్న ఆయనకు తాండవ జంక్షన్ వద్ద నిలుపుదల చేసి శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, అశోక్ చక్రవర్తి, కేసనకుర్తి సత్తిబాబు, దాసరి శ్రీను, ఎంఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

డ్యూరా మెరైన్ పంప్ తో ఎయిర్ కూలర్స్ శ్రేణిని విడుదల చేసిన బజాజ్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: భారతదేశంలో సుప్రసిద్ధ కన్స్యూమర్ అప్లయెన్సస్ బ్రాండ్, బజాజ్ తమ తాజా శ్రేణి ఎయిర్ కూలర్స్ను డ్యూరా మెరైన్ పంప్తో విడుదల చేసింది. తద్వారా ఈ వేసవిలో పెరుగుతున్న డిమాండ్ అవసరాలను తీర్చనుంది. సాధారణ పంపుల కంటే మెరుగైన, శాస్త్రీయంగా రూపొందించిన పంప్ ద్వారా ఎయిర్కూలర్లలో సమూలమైన మార్పులను తీసుకురావడం పై బ్రాండ్ దృష్టిసారించింది. ఈ నూతన శ్రేణి, నవీకరించిన హెరామ్ అప్లయెన్సస్ లో భాగం కావడంతో పాటుగా మన్నిక వాగ్దానం ఆధారంగా తీర్చిదిద్దబడ్డాయి. ఇవి అత్యంత ధృడమైనవి కావడంతో పాటుగా చూడగానే ఆకట్టుకునే రీతిలో ఉంటాయి మరియు అతి తక్కువ నిర్వహణనూ కలిగి ఉంటాయి. ఈ బ్రాండ్ యొక్క కన్స్యూమర్ రీసెర్చ్ అధ్యయనం లో పంప్ ఫెయిల్యూర్స్ కారణంగా ఎయిర్కూలర్ బ్రేక్డౌన్స్ జరుగుతున్నట్లుగా గుర్తించడం జరిగిందని బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కన్స్యూమర్ ప్రొడక్ట్ బిజినెస్,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రవీంద్ర సింగ్ నేగి తెలిపారు.

వైకాపా వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పిద్దాం

టీడీపీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని టీడీపీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ నాయకులు షేక్ ఖాసిం వలి, దూరి రామకృష్ణ, వంతల భీమన్న లతో కలసి ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే ప్రజలు చైతన్య వంతులై పట్టభద్రుల, శాసన సభ్యుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైకాపాకు వ్యతిరేఖంగా తెదేపాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారన్నారు. ఆ ఎన్నికల సమయంలో కొన్ని ప్రాంతాలలో ఆగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 175 స్థానాలకు 175 అనే పాట పాడిన వైకాపా నేతలకు పోటీచేసిన మూడు పట్టభద్రుల స్థానాల్లోనూ పట్టభద్రులు వ్యతిరేఖంగా తీర్పు ఇచ్చి ఓటు తో తగిన సమాధానం చెప్పారన్నారు. అదే క్రమంలో శాసన సభ్యుల ఎం ఎల్ సీ లోనూ తెదేపా విజయంతో వైకాపా ప్రభుత్వానికి ప్రజల నుండి వ్యతిరేఖత ఉందని అర్థం అయిందన్నారు. దీంతో వైకాపా నేతలు 175 కు 175 రాగాన్ని ఆలపించడం ఆపిందని ఆయన ఎద్దేవా చేశారు. మే 27,28,29 లలో జరగబోవు తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకల లోపు అన్ని గ్రామాల్లో ఇంటింటికి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తీసుకు వెళ్లి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

గ్రామదేవత వార్షికోత్సవాల కరపత్రం విడుదల

విశాలాంధ్ర గాజువాక సిటీ : 59వ వార్డు హిమాచల్ నగర్ గ్రామదేవత పెంటమాంబ అమ్మవారి ఆలయ 41వ వార్షి కోత్సవ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆలయ చైర్మన్ నమ్మి గౌరీశ్వరరావు, సినీ నటుడు పొట్టిమూర్తి, గ్రామాధ్యక్షుడు గాలి సన్యాసిరావు, న్యాయవాది కోలా వెంకటర మణ తదితరులు విడుదల చేశారు. మందిరం వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ గౌరీశ్వరరావు మాట్లాడుతూ మే 11 నుండి 15వ తేదీ వరకు వేడుకలు నిర్వహి స్తామని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా పలు ఆధ్యాత్మికత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, వివిధ గ్రామాల పెద్దలు పాల్గొంటారన్నారు.

ఆదివాసీ ద్రోహి ఎమ్మెల్యే బాలరాజు రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-చింతూరు: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బోయ, వాల్మీకి లను యస్టి జాబితాలో చేరుస్తూ అసెంబ్లీ లో చేసిన తీర్మానానికి మద్దతుతెలిపిన ఎమ్మెల్యే బాల రాజు ఆ తీర్మానం రద్దుచేయాలని యావత్ ఆదివాసీ సమాజం నిరసనలు తెలుపుతూ ఉద్యమంచేస్తుంటే ఆదివాసీలకు ఆ తీర్మానం వల్ల ఆదివాసీ లకు ఏ విధమైన అన్యాయం జరగదు అని ప్రెస్మీట్ పెట్టి చెప్పడం దురదృష్టం అని ఎస్టీ రిజర్వేషన్లో ఎమ్మెల్యే బాలరాజు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనగా ఎజేఏసి కమిటీ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను చింతూరు సెంటర్లో దహనం చేయుట జరిగింది. కార్యక్రమంలో ఆదివాసి జేఏసి నాయకులు జల్లి.నరేష్, సీసం సురేష్, సున్నం వెంకటరమణ, చిన్నారెడ్డి, మడివి రాజు, సాయి, కుంజ. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశా జాస్తికి నారీ పురస్కార్ అవార్డు



విశాలాంధ్ర-విశాఖ సిటీ: విశాఖలోని మహిళకు ప్రతిష్టా త్మక నారీ పుర స్కార్ 2023 అవార్డు లభించింది. ఈ పుర స్కారాన్ని హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమం లో ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతిష్టాత్మమైన నారీ పురస్కార్ 2023 అవార్డు స్వీకరించడం ఆనందంగా ఉందని సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి అన్నారు. హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్లో హెచ్ఎంటీవీ ఆధ్వర్యంలో నారీ పురస్కారం 2023 సన్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశాజ్యోతి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చే ఆమె పురస్కారాన్ని స్వీక రించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని ఆశాజాస్తి తెలియజేశారు.

సిఎస్ఐ మందిరంలో ఘనంగా మట్టల ఆదివారం

విశాలాంధ్ర -చింతూరు: స్థానిక సిఎస్ ఐ క్రైస్తవ మందిరములో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టల ఆదివారం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో మందిరంల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చింతూరు సిఎస్ఐ పాస్ట్రేట్ చైర్మన్ రెవ.ఎం.ఏసురత్నం యేసు క్రీస్తు పునరుద్దానం గురించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. అనంతరం భక్తులందరూ కలిసి క్రీస్తు పేరిట వచ్చేవారికి జయము... జయము అంటూ విజయోత్సవ ర్యాలీ దేవాలయం చుట్టూ తిరుగుతూనిర్వహించారు.

పూర్వ విద్యార్థుల కలియిక

విశాలాంధ్ర -కె.కోటపాడు: మండల కేంద్రం కే కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో 1984-85 విద్యా సంవత్స రంలో 10వ తరగతి చదివి 38 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో కలిసారు. ఎక్కడో స్థిరపడి ఉద్యోగ, వ్యాపార, కుటుంబ బాలతో ఉన్న వారంతా కలవడంతో వారి కష్టాలను మరిచి ఒకప్పుడు విద్యార్థుల ఒకరినొకరు కలుసుకొని ఆనంద ఉత్సవాలలో మునిగి తేలారు. అప్పటి ఉపాధ్యాయులు డబ్బురి నారాయణమూర్తి, సత్య రావు మాస్టారు, పూడి కృష్ణమ నాయుడు, కుల్లయ్య మాస్టారు టీచర్లతో పాటు, ప్రస్తుత జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నారాయణమూర్తి, ఎం.సత్యారావు, స్కూల్ కమిటీ చైర్మన్ బోకం సత్యనారాయణలకు పూల మాల, సాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థుల గుర్తింపుగా పాఠశాలకు సీసీ కెమెరాలు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరగా అందుకు విద్యార్థులు స్పందించి తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు పూర్వపు విద్యార్థుల్లో చనిపోయిన కొంతమందికి సంతాపం వ్యక్తం చేశారు.

ఫ్యాట్ స్కాన్ మిల్క్ ఎనలైజర్ను విడుదల చేసిన ఎవరెస్ట్ ఇన్స్ట్రుమెంట్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: డెయిరీ సాంకేతిక పరిష్కారాలను అందించడంలో అగ్రగామిగా వెలుగొందుతున్న ఎవరెస్ట్ ఇన్స్ట్రుమెంట్స్ తమ తాజా ఉత్పత్తి ఫ్యాట్స్కాల్ మిల్క్ ఎనలైజర్ను విడుదల చేసింది. ఈ ఫ్యాట్ స్కాన్ మిల్క్ ఎనలైజర్ విప్లవాత్మక సాంకేతికతను వినియోగించుకుని ఖచ్చితమైన, సమర్థ వంతమైన విశ్లేషణను పాల నాణ్యత గురించి అందిస్తుంది. అత్యంత అందుబాటు ధరలో లభించే ఈ పరికరంతో ఫ్యాట్, ఎస్ఎన్ఎఫ్, జోడించిన నీరు, సాంద్రత, ప్రొటీన్, లాక్టోజ్ను % రూపంలో 30 సెకన్లలో పొందవచ్చు. ఈ ఫ్యాట్స్కాన్ మిల్క్ ఎనలైజర్ను నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్ మీనేష్ షా, ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ సోధి, అమూల్ డెయిరీ ఎండీ అమిత్ వ్యాస్, ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పియర్ క్రిస్టినో బ్రాజెల్ , సుప్రసిద్ధ టెక్నోక్రాట్స్, ఐడీఏ సభ్యులు మరియు డెయిరీ పరిశ్రమ ప్రతినిధులు సమక్షంలో విడుదల చేశారు.

మిషన్ వాత్సల్యకి దరఖాస్తులు చేసుకోండి: సిడిపిఓ

విశాలాంధ్ర-మారేడుమిల్లి: భారత ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న" మిషన్ వాత్సల్య" పథకంలో భాగంగా స్పాన్సర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా నిరాధారణకు గురైన 18 సంవత్సరాల లోపు బాల బాలికల విద్య ఆరోగ్యం అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం షరతులతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తుందని సిడిపిఓ ఎస్ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిడిపివో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు, తల్లిదండ్రులకు దూరమైన పిల్లలకు ప్రాణాంతక వ్యాధి బారాన పడిన వారికి పేదరికంతో ఇంటి పెద్దన కోల్పోయిన బాలల న్యాయ ఆదరణ సంరక్షణ చట్టం 2015 ప్రకారం ఇల్లులేని పిల్లలు ప్రకృతి వైపరీత్యానికి గురైన బాల బాలికలు, అక్రమ రవాణా దాడులకు గురైన బాలలు బాల్య వివాహ బాధితులు హెచ్ఐవి బాధిత పీడిత బాలలు వికలాంగులు ఇతరులకు స్పాన్సర్షిప్ పథకం ద్వారా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధంగా కుటుంబ వాతావరణంలో పెరగడానికి నిర్దిష్ట పరిధిలో ఒక్కొక్కరికి నెలకు 4000 రూపాయలు చొప్పున మిషన్ వాత్సల్య పథకం ద్వారా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయబడతాయి అన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం దగ్గర్లో ఉన్న అంగన్వాడి స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజా ప్రతినిధులు అటువంటి బాలలను గుర్తించి. కుటుంబ నేపథ్యంలో ఆర్థిక సామాజిక ఆరోగ్య స్థితి గతులను విద్య కొనసాగింపు నిదానము తెలియపరుస్తూ దరఖాస్తు ఫారం పూర్తి చేసి బాల బాలికల జనన ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు తల్లిదండ్రుల ఆధార్ తల్లి తండ్రి లేనియెడల వారి మరణ ధ్రువీకరణ పత్రము మరణ కారణము గార్డెన్ ఆధార్ రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము బాల బాలికల పాస్ ఫోటో ఆదాయ ధ్రువీకరణ పత్రం బ్యాంక్ అకౌంట్ అకౌంట్ తల్లి తండ్రి జతపరిచి సిడిపిఓ ఆఫీస్ లో అందజేయాలన్నారు

దేవరాపల్లిలో వైఎస్ఆర్ ఆసరా నగదు పంపిణీ చేసిన మంత్రి బూడి

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో వైఎస్ ఆర్ మూడువ విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలు నాయుడు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో వైఎస్ ఆర్ ఆసరా లబ్దిదారులు అయిన డ్వాక్రా మహిళలు పదివేల ఐదువందల ముప్పై ఎనిమిది మందికి గాను రాష్ట్ర ప్రభుత్వం 5,68,96,465 కోట్లా రూ/ లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వేసే ఏర్పాటు చేసిందన్నారు.మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న మట్టి రోడ్లను సిసి రోడ్లు, తారు రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. నియోజక వర్గంలో జల్ జీవన్ మిషన్ ద్వారా 190 కోట్ల రూ/ లతో ఇంటి ఇంటికి తాగు నీరు అందిస్తున్నామని అన్నారు.వీటితో పాటు అమ్మఒడి,నాడ నేడు,జగన్ అన్న గోరుముద్ద,సున్న వడ్డి, ఆరోగ్యశ్రీ అన్ని సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వం మనది ఊరుకుటి అప్పారావు అన్నారు.ఈ సంద ర్భంగా మండల మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ పారద ర్శకంగా అవినీతి లేకుండా పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల జెడ్పీటీసీ కర్రి సత్యం పాల్గొన్నారు.

పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపు స్టోరేజ్ నిర్మాణం

విశాలాంధ్ర-సీలేరు: జికెవీధి మండలం సీలేరులో పంపు స్టోరేజ్ నిర్మాణం నిమిత్తం పర్యావరణ అనుమతులకు ప్రజాభిప్రాయ సేకరణ స్థానిక ఫుడ్ బాల్ గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీరు సుదర్శన్, జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, సబ్ కలెక్టరు అభిషేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి సుదర్శన్ సీలేరు ఎత్తిపోతలు ప్రాజెక్టు గురించి వివరించారు. పర్యావరణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజక్టు నిర్మాణం సాగిస్తారని, ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 1350 మెగావాట్లు విద్యుత్తు అదనంగా జోడి అవుతుందని ఆయన తెలిపారు. ముందుగా ప్రజాప్రతినిధులు, ప్రజలు, అభిప్రాయాలు వెల్లడించాలని కోరారు. దీంతో స్థానిక ఎంపిటిసి పిల్లా సాంబమూర్తి మాట్లాడుతూ పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నెలకొల్పడానికి తాము వ్యతిరేకం కాదని స్థానిక యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని, 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని, జీకేవీధి నుంచి సీలేరు వరకు అస్తవ్యస్తంగా ఉన్న రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులకు పక్క భవనాలు నిర్మించు కోవడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ కె.వల్లిప్రసాద్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో ఈ ప్రాంత యువకులకు నూతన ప్రాజెక్టులో ఉపాధి కల్పించాలని కోరారు. టీడీపీ నాయకుడు నక్కా తిరుమలరావు మాట్లాడుతూ కొత్తగా నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టులో ఉద్యోగాల్లో 50 శాతం వెయిటేజ్ మార్కులు యువత కల్పించాలని, ప్రాజెక్టు నిర్మాణం వలన స్థానిక ప్రజలకి నష్టం జరిగితే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. దుప్పులవాడ సర్పంచ్ కుమారి, గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు, సీలేరు జేఏసీ నాయకుడు చదరం మారిబాబు, గిరిజన సంఘ నాయకులు మార్క్ రాజు, కోడా ఆనంద్, సుంకరి విష్ణుమూర్తి మాట్లాడుతూ పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని స్వాగతిస్తున్నామని అయితే ఏపీ జెన్కో ఈ ప్రాంతానికి వచ్చి చుట్టు ప్రక్కల ప్రాంతాలకు ఎటువంటి అభివృద్ధి చేసారో వివరించాలని, ఏమి చేయనప్పుడు మాకు ఈ ప్రాజెక్టు అవసరం లేదని పంపు స్టోరేజ్ ప్రాజెక్టు వల్ల గిరిజనులకు గిరిజన యువతకు ఏమి మేలు చేస్తారో లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా గ్రామాలకి సమీపంలో ఉన్న సీలేరు జలవిద్యుత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నప్పటికీ తాము గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కొత్త ప్రాజెక్టులో కల్పించాలని కోరారు. మారుమూల గిరిజన గ్రామాల్లో తాము జీవిస్తూ తమ పిల్లలు చదువుకొని ఉపాధ్యాయులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పంపు స్టోరేజీ నిర్మాణం వలన తీవ్ర నష్టం కలుగుతున్న శాండుకోరి గ్రామస్తులు మాట్లాడుతూ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణానికి తమ గ్రామము భూములు సైతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి తమని ఆదుకోవాలని కోరారు. వేదికపై ఉన్న అధికారులకు డిమాండ్లతో కూడిన వినతుల ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఏపీ జెన్కో హైడెల్ డైరెక్టర్ ఎంవి.సత్యనారాయణ మాట్లాడుతూ పంపు స్టోరేజీ ప్రాజెక్టు వలన ఎటువంటి సమస్యలు తలెత్తవని అండర్ గ్రౌండ్ ద్వారా పైప్ లైన్ నిర్మించి ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 11 వేల కోట్లతో పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నిర్మాణం చేయడం వలన యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వలన ఎఫెక్ట్ ఏరియాలో ఎవరైతే ఇల్లు భూములు కోల్పోతారో వారికి ఆర్ఆర్ ప్యాకేజీ ఇస్తామని, సీలేరు కాంప్లెక్స్ పరిధిలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని ఈ నేపధ్యంలోనే కాంప్లెక్స్ పరిధిలో 715 మెగావాట్లు విద్యుత్ జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఇన్ఫ్రా స్ట్రక్చర్ పెరుగుతుందని ప్రాజెక్టు నిర్మాణం వల్ల 500 నుంచి 1000 మంది యువకులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ఐదు సంవత్సరాల్లో పూర్తయిన అనంతరం ఎంప్లాయింట్ జీవో నెంబర్ 19 ప్రకారం స్థానికంగా ఉన్న ఉన్న యువతకు 50 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మరి కొంతమందికి అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రాజెక్టులో నియమకాలు చేపడతామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు సుజయ్కుమార్, శేషారెడ్డి బి.శ్రీదర్, ఎస్ఈలు కెకెవి ప్రశాంత్కుమార్, వెంకటేశ్వరరావు, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్శివకిశోర్ ఆధ్వర్యంలో సీఐలు స్వామినాయుడు, అశోక్కుమార్లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు కాజేయడానికి మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్ర

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వెంకుపాలెం కాఫీ విత్ క్యాడర్ పీలా తుమ్మపాల వి.వి.రమణ షుగర్ ఫ్యాక్టరీ కోసం టీడీపీ ఆద్వర్యంలో రైతు ఉద్యమం చేస్తామని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు కాజేయడానికి మంత్రి గుడివాడ అమర్నాథ్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఆదివారం కాఫీ విత్ కేడర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ రైతులదని, దానిపై ప్రతి పైసా భాగస్వామ్య రైతులకే చెందుతాయని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లిలో ఇచ్చిన షుగర్ ఫ్యాక్టరీ హామి ఏమైందని ప్రశ్నించారు. 120గ్రామాలు, 13 వేల మంది రైతుల జీవితాలు షుగర్ ఫ్యాక్టరీపై ఆధార పడి ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వాన్నీ కోరారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కొణతాల శ్రీనివాసరావు,దొడ్డి సూరిబాబు, మాజీ ఎంపీటీసీ రాపేటి రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు బుద్ద శంకర రావు,ఆదారి నారాయణ రావు, కోయిలాడ జగదీష్, రామకృష్ణ, మోసా నూకరాజు, కొండ బాబు, దాడి నాగరాజు, వెంకటేష్, ప్రకాష్, వెంకు పాలెం గ్రామ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పంచాయితీల అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

పంచాయితీ నిధులను పంచాయితీలకు కేటాయించాలి

విశాలాంధ్ర - పాడేరు : రాష్ట్ర ప్రభుత్వ అరాచక నిరంకుశ విధానాన్ని టీడీపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ పంచాయితీ రాజ్ ఛాంబర్ నియోజకవర్గాల వారిగా సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నారు. ఆదివారం స్థానిక సుందరపుట్టు ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు పంచాయితీ నిధులను 14,15,16 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులను పంచాయితీలకు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైవిబి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, పుసులూరి నరేంద్ర గౌరవ అధ్యక్షులు తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, బిర్రు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, అనెపు రామకృష్ణ నాయుడు ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ముల్లంగి రామకృష్ణారెడ్డి గౌరవ సలహాదారులు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ చింతకాయల సుజాత ముత్యాలు అధ్యక్షులు అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం, సోము నాయుడు చుక్క ధనుంజయ యాదవ్ చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు ,కోకా ప్రకాష్ నాయుడు సర్పంచుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి, విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు ఎరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సమక్షంలో బరి తెగించిన కానిస్టేబుల్ అప్పలనాయుడు భూ తగాదాలు

అడ్డొచ్చిన వారిపై పెప్పర్ స్ప్రే జల్లి కత్తితో పొడిచి దర్జాగా పారిపోయిన అప్పలనాయుడు

బాధితుల్ని హుటాహుటీన ఆసుపత్రికి తరలించిన తహసీల్దార్ - ఐదుగుర్ని కత్తి తో పొడిచి పారిపోయిన కానిస్టేబుల్

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం తహశీల్దార్, రెవెన్యూ అధికారుల సమక్షంలో శనివారం సాయంకాలం గవరవరంలో నిర్వహించిన రీ సర్వే (భూమి హద్దులు నిర్ణయం) కార్యక్రమంలో గవరవరానికి చెందిన ఏ.ఆర్.కానిస్టేబుల్ వంకల అప్పల నాయుడు ఉరఫ్ నానాజీ భూ దురాక్రమణలు వెలుగు చూడటంతో, అడ్డొచ్చిన అమాయక రైతులు ఐదుగురు పై పెప్పర్ స్ప్రే జల్లి విచక్షణా రహితంగా కత్తితో పొడిచి పారిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై భాదితులు, రెవెన్యూ అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గవరవరం సర్పంచ్ చప్పగడ్డి మాణిక్యం కుమార్తె జొన్నపల్లి చినతల్లి కి చెందిన ఖండి గాత అని పిలవబడే గవరవరం - జి.జగన్నాధపురం రోడ్డులో గల భూమిని జి.అప్పారావు కొడుకు నాగేష్ తన బావమరిది విశాఖలో ఏ.ఆర్.కానిస్టేబుల్ గా పని చేస్తున్న వ0కల అప్పలనాయుడు ఉరఫ్ నానాజీ, తమ భూమిని ఆక్రమించుకొని చుట్టూ ఫెన్సింగ్ వెసి బెదిరింపులకు దిగినట్లు తెలియజేశారు. ప్రభుత్వం జరుపుతున్న రీ సర్వే లో భాగంగా భూమి సరిహద్దులు నిర్ణయించేందుకు తహసీల్దార్ ఎల్.తిరుమల బాబు, అర్.ఐ., సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు వచ్చిన సందర్భంగా ఆక్రమణ దారుడు, భాదితులు తగాదా జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో కానిస్టేబుల్ అప్పలనాయుడు ఉరఫ్ నానాజీ తాను ముందుగా తీసుకు వచ్చిన పెప్పర్ స్ప్రే ను బాధితుల పై జల్లి విచక్షణా రహితంగా కత్తితో ఐదుగుర్ని పొడిచి పారిపోయాడు అని తెలిపారు. కానిస్టేబుల్ చేతిలో కత్తి పోట్లకు గురైన వారిలో జొన్నపల్లి వెంకటరావు, చప్పగడ్డి అప్పలనాయుడు, వి.అప్పారావు, యూ.అప్పారావు, యూ.లక్ష్మణరావు లు వున్నారు. తహసీల్దార్, రెవెన్యూ అధికారులు బాధితులను హుటాహుటీన చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై తహశీల్దారు తిరుమల బాబు చోడవరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ఏ.ఆర్.కానిస్టేబుల్ పై గతంలో దేవరాపల్లి స్టేషన్ లో రెండు కేసులు, చోడవరం లోను కేసులు వున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత సి.ఐ. శ్రీనివాసరావు గతంలో ఇక్కడ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన కాలం నుండి ఏ.ఆర్. కానిస్టేబుల్ అప్పలనాయుడు ఉరఫ్ నానాజీ పై ఇవే భూ దురాక్రమణ తగాదాలు నడుస్తున్నాయని పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు కంప్యూటర్ కోర్స్ సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర - ఆనందపురం : అనందపురం మండలం కస్తూర్బా గాంధీ బాలికల ఇంటర్మీడియట్ విద్యార్థులకు జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రామరాజు కంప్యూటర్ కోర్స్ ఎంఎస్ ఆఫీస్ సర్టిఫికెట్లు అందజేశారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న 40 మంది విద్యార్థులకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు శిక్షణకు అవసరమైన ఒక్కొక్క విద్యార్థికి 300 రూపాయలు ఫీజులు జన కులం ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేసి కంప్యూటర్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగపర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి చంద్రకళ జన శిక్షణ సంస్థ చైర్మన్ రామరాజు, డైరెక్టర్ నాయుడు, జన కులం ఫౌండర్ సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలి : ఎమ్మెల్యే ధర్మశ్రీ

విశాలాంధ్ర - రావికమతం : డ్వాక్రా మహిళలు బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి మీ ఇంటికి పంపిస్తాను అని చెప్పి మోసగించిన చంద్రబాబుకు రెండోసారి తగిన గుణపాఠం చెప్పాలని చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. మండల కేంద్రం జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆసరా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు పథకంలో భాగంగా ఒక రత్నంగా భావించిన జగనన్న ఆసరా పథకం ద్వారా మండలంలో 1704 సంఘాలకు గాను, 17 044 మంది లబ్ధిదారులు ఈ పథకం పొందుతున్నారన్నారు. మండలానికి మూడో విడతగా 11 కోట్ల 90 లక్షల రూపాయలు మంజూరు చేయడం దిగిందని ఆయన తెలిపారు. అలాగే గత రెండు విడతలలో చెల్లించిన సొమ్ముతో కలుపుకొని నేటికీ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఈ రావికమతం మండలానికి 35 కోట్ల 70 లక్షల రూపాయలను ఇప్పటికే అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వీటిని మహిళలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో మహిళలకు రుణమాఫీ చేస్తానని ,వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తానని, బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం సైతం విడిపించి మీ ఇళ్లకు పంపిస్తానని చెప్పి మోసగించిన మోసగాడు కంటే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మొనగాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. కాబట్టి గత నాలుగేళ్లలో ప్రజలు అనేక పథకాల ద్వారా ఆర్థికంగా అన్ని విధాలగా ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. అదే విధంగా రేపు 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలందరూ రెండో సారి ఆదరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకున్నట్లయితే మరిన్ని పథకాలు ప్రజలు ప్రవేశపెట్టి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటారన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఇటువంటి పథకాలు ఒక్కటైనా ప్రవేశ పెట్టి ప్రజలను డ్వాక్రా మహిళలను ఆదుకున్న దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయని ప్రశ్నించారు. మహిళలు లక్షాధికారులను చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్క పథకాన్ని మహిళల పేర్లు మీదుగానే ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపీపీ పైల రాజు మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, జడ్పిటిసి ఆదిమూర్తి, ఎంపీడీవో వెంకన్న బాబు, ఎమ్మార్వో ఉమా మహేశ్వరరావు, ఏసీ రత్నప్రభ, ఏపిఎం తిలక్, సీసీ కృష్ణ, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు, గుమ్మాలపాడు, కొమెర, కేబీపీ అగ్రహారం, సర్పంచ్లు బంటు సన్యాసినాయుడు, కలిగిరి ప్రసాద్, గొర్ల రవికుమార్, తోపాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్లో ఎస్సై మహమ్మద్ అలీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక జేఎంజె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆదివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ స్థానిక ఎస్సై మహమ్మద్ అలీ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్ పది రోజుల నుంచి కృషి చేసి తయారు చేసి దీనికిగాను విద్యార్థులు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల, కరస్పాండెంట్ నక్షత్రం ఉపాధ్యాయులు కళ్యాణి, వసంత, క్రిస్టఫర్, స్వరూపిణి, గౌస్య, సహిన, ఉమామహేశ్వరి, జయలక్ష్మి, దేవకి, శ్రీదేవి, పోలీస్ సిబ్బంది ప్రసాద్, రమణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మునినిగుంటలో పది పరీక్షలకు 241మంది

విశాలాంధ్ర - దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం మునినిగుంట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంగా మునినిగుంటతో పాటు కొత్తవీధి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె.యర్రంపాలెం బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన సుమారు 241మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని మండల విద్యాధికారి వై.మల్లేశ్వరరావు తెలిపారు. పరీక్షలకు డిపార్ట్మెంట్ ఆఫీసర్గా పి.సత్యవతి చీఫ్ సూపరిండెంట్ గా ఎమ్ శ్రీరాములు అడిషనల్ చీఫ్ సూపరిండెంట్గా డి.కిరణ్ బాబు నియమితులయ్యారన్నారు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేయటం జరిగిందన్నారు.

కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా పిల్లి వీరబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : పాయకరావుపేట మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా మండలంలోని వడాలవాని లక్ష్మీ పురం గ్రామానికి చెందిన పిల్లి వీరబాబు నియమితులయ్యారు. ఈ మేరకు కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ వీరబాబు పేరును సిఫార్సు చేస్తూ తీర్మానించగా సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగుండి హరి రామ జోగయ్య నుండి నియామక పత్రం అందుకున్నారు. ఈ మేరకు కాపు సంక్షేమ సేన సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవానికి విరివిగా విరాళాలు.

విశాలాంధ్ర - చింతపల్లి : ఈ నెల 17 నుండి 20వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ జోరుగా సాగుతుంది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, పెదిరెడ్ల బేతాళుడు, వసుపులేటి వినాయక రావు ల నేతృత్వంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహంగా ప్రతి దుకాణంలోనూ అదేవిధంగా ఇంటింటా తిరిగి విరాళాలు వసూలు చేస్తున్నారు. గ్రామస్తులు, వ్యాపారస్తులు, భక్తులందరూ ఉత్సవ కమిటీకి సహకరిస్తూ విరివిగా విరాళాలు ఇస్తున్నారు.

వైయస్సార్ ఆసరాకి ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర - కూనవరం : రేపు మంగళవారం జరగనున్న మూడో విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవనున్నట్లు ఆ పార్టీ కార్యకర్తలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈనెల నాలుగో తేదీన కోతులగుట్ట వెలుగు కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పొదుపు సంఘాల మహిళలంతా ఈ కార్యక్రమానికి హాజరవలసిందిగా వారు కోరారు పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేర్పడుతున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

61వ వార్డులో ఘనంగా అన్నసంతర్పణ

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61 వ వార్డు మల్కాపురం గ్రామ దేవతల్లో ఒకరైన పెద్దింటి అమ్మ అమ్మవారికి ఆదివారం స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

డిజిటల్ అక్షరాస్యులుగా మార్చేందుకే కంప్యూటర్ శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : డిజిటల్ అక్షరాస్యులుగా మార్చేందుకే కేంద్ర ప్రభుత్వం ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని సిఎస్ సి ఇ గవర్నెన్స్ జిల్లా మేనేజర్ సంతోష్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ కె.శివ అన్నారు. మండలంలో తుమ్మపాల గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షారత అభియాన్ పథకం లో భాగంగా తుమ్మపాల గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో డిజిటల్ సాక్షారత అభియాన్ పథకం తరుపున రిజిస్ట్రేషన్ చేసుకొని పది రోజులు తరువాత కంప్యూటర్ పరీక్షా లో పాస్ అయిన వారకి ఉచితంగా డిజిటల్ అక్షరాస్యత సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతక రంగం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో గ్రామాలలో ప్రతి ఇంటికి ఒకరు చొప్పున 14- 60 ఏళ్ల వయస్సు గల వారిని డిజిటల్ అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్రం ప్రభుత్వం ఉచిత కంప్యూటర్ శిక్షణకార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఉచితంగా సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యువతీ యువకలు గృహిణిలు. వినియోగించుకోవాలని కోరారు. కామన్ సర్వీస్ సెంటర్ విఎల్ వి.వెంకట్ రాము మాట్లుడుతూ. ఇప్పటి వరకు తుమ్మపాల గ్రామంలో హై స్కూల్ తొమ్మిది పదో తరగతి విద్యార్దులు, డ్వాక్ర మహిళలు, గృహిణులు, సుమారు 130 మంది రిజిస్టర్ చేసుకొని అందులో సుమారు 70 మంది వరకు ఉచితంగా సర్టిఫికెట్స్ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రతినిధి గణేష్ కోచింగ్ సెంటర్ మాస్టర్ బొద్దెడ జోగి నాయుడు, వాలంటీర్ అప్పికొండ శ్రావణి విద్యార్థులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద ఆసుపత్రి...సకాలంలో అందని వైద్యం

విశాలాంధ్ర - పాడేరు : స్థానిక జిల్లా ఆస్పత్రిలో సకాలంలో సరైన వైద్యం అందక గిరిజనులు మృత్యువాత చెందుతున్నారని వైద్యుల నిర్లక్ష్యం వైద్య పరీక్షల ఆలస్యం వల్ల నిండు ప్రాణాలు పోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య పరికరాలు పనిచేయకపోవడం వాటిని వెంటనే మరమ్మత్తులు చేయకపోవడం, దీంతో రోగులకు వైద్య సేవలు ఇక్కడ అందించే అవకాశం లేక మైదాన ప్రాంతానికి కేజీహెచ్కు తరలించడం వల్ల గిరిజనులకు అక్కడ ఎస్టీ సెల్ సక్రమంగా సేవలు అందించక పోవడంతో గిరిజనులు మృత్యువాత పడుతున్నారని జిల్లా ఆసుపత్రి వల్ల గిరిజనులకు సరైన వైద్యం అందకపోవడంపై గిరిజన ప్రజా సంఘాలు(ఏపీ గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ పేషెంట్లకు సరైన వైద్య సేవలు అందించకపోవడం సదుపాయాలు సక్రమంగా లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సకాలంలో సరైన వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేసి వైద్యం అందించాలని వైద్య పరికరాలు మరమ్మత్తులకు గురైతే వెంటనే వాటిని బాగు చేయించి వినియోగంలోకి తేవాలని కోరారు.వైద్యాధికారులు గిరిజనులపై చిత్తశుద్ధితో పని చేసి సేవలందించాలని వైద్యాధికారులను కోరారు. జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందేందుకు పలు మారుమూల గ్రామ గిరిజనులు వచ్చి వైద్య సేవలు అందక వైద్య పరీక్షలు ఆలస్యం కావడంతో వైద్య సేవలు అందక మృత్యువాత పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.జిల్లా అధికారులు జిల్లా ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సాధించి వైద్యులు చిత్తశుద్ధితో గిరిజనులకు సేవలందించే విధంగా వైద్య పరికరాలు సక్రమంగా పనిచేసే విధంగా మందుల కొరత లేకుండా చూడాలని ఆయన జిల్లా అధికారులను కోరారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జిల్లా ఆసుపత్రి ని మరింత మెరుగుపరచాలని కోరారు.

12 నెలల చిన్నారి మృతి.. అధికారుల నిర్లక్ష్యం

గర్భిణీ మృతిని గోప్యంగా ఉంచిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర - జి.మాడుగుల : జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయతీ లవ్వాపల్లిలో 12 నెలల చిన్నారి మృత్యువాత పడింది. అధికారులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం నిర్లక్ష్యంతో చిన్నారి మృత్యువాత చెందిందని తల్లిదండ్రులు సెగ్గే చిన్నారావు, పార్వతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని సెగ్గే చిన్నారావు, పార్వతమ్మ దంపతుల 12 నెలల చిన్నారి శనివారం అస్వస్థతకు గురైంది. స్థానికంగా ఉన్న వైద్య సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతో చిన్నారి శ్వాస అందక మృతి చెందింది. దీంతోపాటు సమీప గ్రామం బలమానుసంకలో నెల రోజుల కిందట బాలింత కొండపల్లి కొండమ్మ రక్తహీనతతో మృతి చెందిన ఘటన మరువక ముందే చిన్నారి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి బాలింత కొండపల్లి కొండమ్మ మృతిని వైద్య సిబ్బంది బయట ప్రపంచానికి తెలియకుండా దాచిపెట్టారు. ఓ పక్క జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలు హెచ్చరిస్తున్న వైద్య సిబ్బంది తీరు మారడం లేదు. శిశు మరణాలు మాతృ మరణాలు సంభవిస్తే సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వీరు తీరుపై పలువురు మండిపడుతున్నారు.

ముస్లిం సహోదరులకు అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని మసీద్ యాసీన్లో ఆదివారం చింతూరు మండల అయ్యప్ప యూత్ వారు ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. 30 రోజుల కఠిన ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు రోజా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించడం జరిగింది. గతంలో అయ్యప్ప స్వామి భక్తులకు ముస్లిం యూత్ సభ్యులు అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటు కొనడం జరిగింది. కుల మతాలు వేరైనా మనమంతా ఒక్కటే నోయి భాషలు వేరైనా భావం ఒకటేనని అందరి దైవం ఒకటే అంటూ సోదర భావం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరా చారి. మణి, రాజు, హరి, అయ్యప్ప, గణేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన ఎస్సై మహమ్మద్ అలీ

విశాలాంధ్ర - అనకాపల్లి : స్థానిక జేఎంజె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఆదివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో స్థానిక ఎస్సై మహమ్మద్ అలీ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ పది రోజుల నుంచి కృషిచేసి తయారు చేసి దీనికి గాను విద్యార్థులు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల కృషి అభినందియమన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజుల, కరస్పాండెంట్ నక్షత్రం ఉపాధ్యాయులు కళ్యాణి, వసంత, క్రిస్టఫర్, స్వరూపిణి, గౌస్య, సహిన, ఉమామహేశ్వరి, జయలక్ష్మి, దేవకి, శ్రీదేవి, పోలీస్ సిబ్బంది,ప్రసాద్,రమణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు...!

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పెరిగిపోతున్న భూ వివాదాలు...

పట్టించుకోని ఉన్నత అధికారులు...

విశాలాంధ్ర - పాడేరు : జిల్లా కేంద్రంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు భూవివాదాలు పెరిగిపోతున్నాయి. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో భూమి వివాదాలు పరిష్కరించలేక పోవడంతో, అక్రమార్కులు చెలరేగిపోతూ స్థానిక రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. కొంతమంది రెవెన్యూ సిబ్బంది అండదండలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేస్తున్నవారు రెవెన్యూ అధికారుల ను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నత అధికారులు మండల, పంచాయతీ, రెవెన్యూ, సర్వే అధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతంగా దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక సమర్పించాల్సిన మండల, పంచాయతీ, రెవెన్యూ అధికారులు అక్రమార్కుల చేతిలో కీలుబొమ్మల మారుతున్నారని బాధితులు అంటున్నారు. అక్రమార్కులతో లాలూచీపడి భూవివాదాలలో జోక్యం చేసుకుంటున్నారని, అక్రమ నిర్మాణాలకు అండగా నిలబడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా అధికారులు పర్యవేక్షణలోపమో.!మండల రెవెన్యూ అధికారుల లాలూచీలే కారణమో! తెలియదు గాని రోజు రోజు కు భూ వివాదాలతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా గిరిజనేతరులకు రెవెన్యూ అధికారులు అమ్ముడు పోతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉండగా గిరిజనేతరులకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ స్థలాలు సహితం దారాదత్తం చేస్తున్నారు. అదే ఒక సామాన్య గిరిజనుడు ప్రభుత్వ స్థలంలో గాని ప్రైవేట్ స్థలాలలో గాని తా త్కాలిక నిర్మాణాలు చేసిన రెవెన్యూ అధికారులు ఆగమేఘాలలో వెళ్లి కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ఓ పేద గిరిజన మహిళ తలారసింగి ఆశ్రమ పాఠశాల సమీపంలో మెడికల్ కళాశాల పక్కన ఓ గృహం నిర్మించుకొని ఉండగా ఆమె నివాస గృహ లో సామాగ్రిని బయటకు విసిరేసి ఆ గృహాన్ని నేలమట్టం చేసిన రెవిన్యూ అధికారులు తీరు అక్కడ పరిస్థితి అద్దం పడుతుంది. గిరిజనేతరులు విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాల్లో, రెవిన్యూ స్థలం లో భారీ భవనాలు నిర్మించుకున్న రెవెన్యూ అధికారులకు పట్టడం లేదంటే స్థానిక మండల రెవెన్యూ అధికారులు అమ్ముడు పోయారనడానికి సందేహం లేదని, జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ పరిస్థితి మారకపోవడంతో గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు గిరిజనుల హక్కులు చట్టాలను పటిష్టంగా అమలు చేసి గిరిజనులకు అండగా నిలవాలని గిరిజన, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు గిరిజనుల హక్కుల చట్టాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.